


# కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )

మంగళవారం 15, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు

# సర్వం సిద్ధం

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, సీపీ..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో చేస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ లు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందిగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భద్రత, మిగతా 2లో..







## ఎమ్మెల్యే కందాళ

# ఉక్కు సంకల్పం

- పాలేరు నియోజకవర్గానికి మహర్దశ
- 8 రోడ్లకు రూ.14 కోట్ల 52లక్షలు మంజూరు చేస్తూ జీవో విడుదల
- సీఎం కేసీఆర్‌కి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కందాళ

2లో





# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



(మొదటిపేజీ తరువాయి..)

బందోబస్తు, పోలీసుల కవాతు రిహార్సల్స్ తదితర ఆంశలపై అధికారులతో చర్చించారు. జెండా ఆవిష్కరణ,ముఖ్య అతిధి ప్రసంగం ఆనంతరం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను అధికారుల పర్యవేక్షణ వుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఏసీపీ గణేష్, ఎస్బీ ఏసీపీ ప్రసన్న కుమార్,ట్రాఫిక్ ఏసీపీ సారంగపాణి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, తాసిల్దార్ శైలజ, ఆర్ఐ లు కామరాజు, శ్రీశైలం, తిరుపతి, సిఐలు స్వామి, సత్యనారాయణ, కుమారస్వామి, అశోక్, శ్రీధర్, సతీష్, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో వైఫై సేవలు ప్రారంభం

- జర్నలిస్టులకు అండగా ఉండటమే టీజేఎఫ్ లక్ష్యం
- టియుడబ్ల్యుజే (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**



జర్నలిస్టుల సౌకర్యార్థం ఖమ్మం ప్రెస్‌క్లబ్ లో ఏర్పాటుచేసిన ఉచిత వైఫై సేవలను జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రారంభించారు. టియుడబ్ల్యుజే (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో సోమ వారం ఏర్పాటుచేసిన వైఫై విస్తృత సేవలు జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకువచ్చేం దుకు జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి స్విచ్ ఆన్ చేసి సేవలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయ ణ మాట్లాడుతూ అధునాతన సాంకేతిక పరిజ్ఞా నాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ఇంటర్ నెట్ ఎంతో అవసరమని, అటువంటి ఇంటర్ నెట్ జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకొచ్చి 150 ఎంబిపిఎస్ స్పీడ్‌తో అన్ లిమిటెడ్ సేవలు వినియోగంలోకి తీసుకురావడం అభినందనీయ మన్నారు. జర్నలిస్టుల అవసరాలకు అనుగుణం గా టీజేఎఫ్ నిరంతరం పనిచేస్తుందని, ప్రెస్ క్లబ్ లో ఇప్పటికే ఫ్యాన్లు, లైట్లు, ఆటవిడుపుగా క్యారమ్స్ బోర్డులు, ప్రెస్ క్లబ్ ఆహ్లాదకరంగా ఉండేందుకు పూల మొక్కల ఏర్పాట్లు వంటి తదితర మౌలిక వసతులు టిజేఎఫ్ ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు చేయడం విశేషం అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉండడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లా డుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రెస్ క్లబ్ అభివృద్ధి చందడం సంతోషదాయకమని, ఇ టువంటి కార్యక్రమాలు మరెన్నో నిర్వహిం చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ప్రధా న కార్యదర్శి కోర కొప్పుల రాంబాబు, కోశా ధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి జీవన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి యస్ చక్రవర్తి, నగర ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు పానకాలరావు, కృష్ణారావు, ప్రభాకర్ రెడ్డి, రోసి రెడ్డి, హుస్సేన్, అంతోటి శ్రీనివాస్, వెంపటి నాయుడు, ఆర్.కే. మోహన్, ఉపేందర్, భూక్య శ్రీనివాస్, మురళి, నాగేశ్వం రావు, గుండు శ్రీను, రామచంద్రరావు, ఇసం పల్లి వెంకటేశ్వర్లు, గణేష్, కరీం పాల్గొన్నారు.

# బాల బాలికలకు పెన్నులు నోటుబుక్కులు వితరణ

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా వైరా కళా వేదిక వారి ఆధ్వర్యంలో తల్లపురెడ్డి వీరభద్ర రెడ్డి బాల బాలికలకు పెన్నులు నోటు బుక్సులు కేజీ సిరిపురం, నారపనేనిపల్లి, విప్పలమడక, లింగన్నపేట, గరికపాడు, దాసాపురం, ముసలమడుగు, లక్ష్మీపురం గ్రామాల పాఠశా లల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కర్లకంటి శీను, కొర్లగంటి వెంకయ్య, రాజా చాట్ల దానయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కందాళ ఉక్కు సంకల్పం

- పాలేరు నియోజకవరగానికి మహర్దశ
- 8 రోడ్లకు రూ.14 కోట్ల 52లక్షలు మంజూరు చేస్తూ జీవో విడుదల
- సీఎం కేసీఆర్‌కి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కందాళ



**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

పాలేరు నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం 8రోడ్లు మంజూరు చేసినట్లు పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి తెలిపారు

## మంజూరైన రోడ్ల వివరాలు..

- కూసుమంచి మండలంకు సంబంధించి రోడ్లు మంజూరైన వివరాలు..
- తురకగూడెం నుండి కిష్టాపురం వరకు 1 కోటి 8 లక్షల వ్యయం తో మంజూరు
- తురకగూడెం నుండి చింతల తండా వరకు 1 కోటి 80 లక్షల వ్యయం తో మంజూరు
- లింగారం తండా నుండి గట్టుసింగారం వరకు 1 కోటి 85 లక్షల వ్యయంతో మంజూరు
- లింగారం తండా నుండి గన్యా తండా వరకు 80 లక్షల వ్యయం తో మంజూరు
- నేలకొండపల్లి మండలంకు సంబంధించి రోడ్లు మంజూరైన వివరాలు...
- రాయిగూడెం నుండి మంగాపురం తండా వరకు 2 కోట్ల 22 లక్షల వ్యయం తో మంజూరు
- రాజారంపేట నుండి బుద్దారం వరకు 85 లక్షల వ్యయంతో మంజూరు
- తిరుమలాయపాలేం మండలంకు సంబంధించి రోడ్లు మంజూరైన వివరాలు..
- బంధంపల్లి నుండి హస్నాబాద్ వరకు 4 కోట్ల 5 లక్షల వ్యయం తో మంజూరు
- మేడిదేపల్లి నుండి బీరోలు వరకు 1 కోటి 87 లక్షల వ్యయం తో మంజూరు చేశారు.

# తిరుమలాయపాలెంలో పర్యటించిన రామ్‌రెడ్డి చరణ్ రెడ్డి, బెల్లం శ్రీనివాస్

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి**



పాలేరు నియోజకవర్గం తిరుమలయ పాలెం మండలం సుబ్లేడు గ్రామ కాంగ్రెస్ కార్యకర్త దావా రమేష్ అనారోగ్యంతో అకాల మరణం చెందింది. వారి కుటుంబానికి మనోధయాన్ని కల్పిస్తూ వారికి ఆర్థిక సాయం చేయడం జరిగింది.మీ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటాం హామీ ఇచ్చారు. బచ్చోడు. పాపాయిగూడెం గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహయం అరవింద్ రెడ్డి పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంకీర్త్ రెడ్డి దాసరి వెంకన్న. బానోత్ హరినాథ్. భుక్యాసురేష్ నాయక్.బెల్లంకొండ కిరణ్.గోపి గురువయ్య. పుల్లారెడ్డి. ఉపేందర్రెడ్డి. నాగయ్య. సురేష్. మహేందర్. కార్తీక్. గోపియా. నరసయ్య. వెంకటనారాయణ. తదితరులు పాల్గొన్నారు.





# ఎందరి ప్రాణ త్యాగమో మన స్వతంత్ర భారతం

## స్వాతంత్ర్య ఫలాలు జాతీయోద్యమ కారుల బిక్షే: టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షులు అఫ్జల్ హసన్

వనం నాగయ్య, కెరటం న్యూస్

మన దేశానికి స్వాతంత్రం వచ్చి నేటితో 77 సంవత్సరాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా వజ్రోత్సవ వేడుకలను జరుపుకొంటున్నాము. ఆనాడు ఎందరో మహాను భావుల నాయకత్వంలో కోట్లాదిమంది సామాన్య ప్రజలు అలుపెరుగని పోరాటాలు చేసి భారత్‌కు స్వాతంత్ర్యం సాధించారు. ఆ పోరాటలలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసినవారు... బ్రిటిష్ అధికారుల దురహంకారానికి బలైనవారు, బ్రిటిష్ సైనికుల చేతిలో లాఠీ దెబ్బలు తిన్నవారు, ఏళ్ళకు ఏళ్ళు జైళ్ళలో మగ్గినవారు ఎందరో లెక్కలేదు. కనుక ఈనాడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వారు పెట్టిన భిక్షే. వారు తమ జీవితాలను పణంగా పెట్టి పోరాడి దేశానికి స్వాతంత్ర్యం సాధించిపెట్టి వెళ్ళిపోయారు. మనం దానిని అనుభవిస్తున్నాము. ఇటువంటి సందర్భాలలో వారి త్యాగాలను గుర్తుచేసుకొని నివాళులు అర్పిస్తున్నాము.

అయితే వారి త్యాగాల ఫలమైన ఈ స్వతంత్ర భారతదేశం నేడు ఎటువంటి పరిస్థితులలో ఉంది?అని ఓసారి ఆత్మవిమర్శ చేసుకొంటే, అనేక సమస్యలు కనిపిస్తుంటాయి. ఆనాటి రాజకీయనాయకుల తీరుకి నేటి నాయకుల తీరుకి ఎంత తేడా ఉందో అందరూ కళ్ళారా చూస్తూనే ఉన్నాము. నేడు కేంద్రానికి, రాష్ట్రాలకు పడటంలేదు. మళ్ళీ రాష్ట్రాలలో ప్రభుత్వాలకి, ప్రతిపక్షాలకి పడటం లేదు. ప్రజలలో కుల మతాలు విభేధాలు మరింత ఎక్కువయ్యాయి. అయితే నేటికీ భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తోంది కానీ చాలా బలహీనపడింది. స్వాతంత్ర్యం కేవలం రాజకీయ నిర్ణయాలకో, కొత్త రాజ్యాంగాలకో పరిమితమైనది కాదు. అది బుద్ధి, హృదయాలకు సంభందించింది. బుద్ధి కురచగా ఉన్నా, హృదయం లో ద్వేషం నిండి ఉన్నా అక్కడ స్వాతంత్ర్యం లేకుండా పోతుంది.సామాజిక స్వేచ్ఛ సమాకురానంత కాలం చట్టం ప్రసాదించే స్వాతంత్ర్యం తో ప్రయోజనం లేదు. ఏ సమాజంలో నీతి తప్పిన వారు విజయం సాధిస్తారో, ఎక్కడైతే నేరస్థులు ఆరాధ్యులుగా మారుతారో, ఎక్కడైతే విలువలు పతనమై అవకాశవాదం రాజ్యమేలుతుందో, ఎక్కడైతే అవినీతి సర్వత్రా తాండవిస్తున్న కూడా పట్టించుకోకుండా తమకు రావలిసిన వాటా కోసం ప్రజలు అర్రులు చాస్తుంటారో అటువంటి వ్యవస్థ గురించి పునః సమీక్ష కు సమయం ఆసన్నమైనదని అర్ధం. అవినీతి విషయానికి వస్తే దేశం లో మొట్టమొదటి అవినీతి పరుడు ఓటరు. వారు బాగుపడితేనే కానీ దేశం బాగుపడదు.మద్యానికి, డబ్బుకు, ఇతర ప్రలోభాలకు ఓటరు లొంగిపోయి ఓటు వినియోగించుకున్నంత కాలం ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని దేవుడు కూడా కాపాడలేడు.అదే విధంగా దేశ ప్రజల మీద కులం, మతం, ప్రాంతీయ, భాషా భేదాల ప్రభావం విపరీతంగా పనిచేసినంత కాలం మేధావులు, ప్రతిభావంతులు, నిజాయితీ పరులు చట్టసభల్లోకి ఎన్నికయ్యే అవకాశం ఉండనే ఉండదు. ఫలితంగా అసమర్ధులైన నాయకులను కుర్చీల్లో కూర్చుంటే చాలు దేశం దానికదే సర్వనాశనం అయిపోతుంది. అందుకే దేశ దశ, దిశ మార్చే ఆలోచనయుతమైన యువత అధికంగా రాజకీయాలలోకి రావాలి. మనకెందుకులే అని కూర్చోకుండా భ్రష్టు పట్టిన రాజకీయ వ్యవస్థను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత స్వీకరించాలి. మంచి సేవా తాత్పరలైన అభ్యర్థులను ఎన్నికల్లో నిలబెట్టి వారినే గెలిపించికోవాలి. అప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణ..

దేశ ప్రజలందరూ కులాలు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఏకమై కలిసికట్టుగా దేశ పునర్నిర్మణానికి కంకణం కట్టుకోవాలి.

మస్జీద్‌కి వెళ్ళేటప్పుడు ముస్లిం గా ఉండు..చర్చికి వెళ్ళేటప్పుడు క్రిస్టియన్‌గా ఉండు..గుడికి వెళ్ళేటప్పుడు హిందువుగా ఉండు మిగిలిన సమయంలో మానవత్వం గల మనిషి గా ఉండు.

ఈ భారత దేశాన్ని విశ్వగురువుగా నిలబెట్టు..

దేశ స్వేచ్ఛ కోసం సర్వం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా.. ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ.. దేశ ప్రజలందరికీ.. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో..

మీ
అఫ్జల్ హసన్!
(టీఎన్‌జీఓస్ జిల్లా అధ్యక్షులు)

# పార్టీకి రూ.10వేలు అందజేత

- మండల పార్టీ నిధి కోసం నర్వనేని సత్యనారాయణ చిన్న కుమారుడు సుధాకర్ దంపతులు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబుకు అందజేశారు.
- మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అరికట్టాలని క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీ
- కలెక్టర్‌కి వినతిపత్రం



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ సంఘాల పై అల్లరిమూకలు దాడులు చేస్తు చర్చిలను తగల పెడతున్నా మహిళలపై సామూహిక అత్య చారలు జరుగుతున్న ప్రదాన మంత్రి మోది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం విచారకర మని తక్షణమే మోది స్పందించాలి మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటి వరకు అల్లరి మూకలపై సరైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమణి.తక్షణమే మణిపూర్ ముఖ్య మంత్రి రాజీనామ చేయాలని డిమాండ్ చేస్తూ మణిపూర్ ప్రజలకు దేశవ్యాప్తంగా క్రైస్తవులం అండగా ఉన్నామని న్యాయం జరిగే వరకు పోరాడతామని ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు క్రైస్తవ అన్ని సంఘాలు ర్యాలీ నీర్వహించారు . ఈ కార్యక్రమంలో రెవరెండ్.బిషప్ ఉడుముల బాల పాల్గొని మణిపూర్ లో క్రైస్తవులపై దాడులు బిషప్ ఉడుముల బాల ఖండించారు ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర క్రైస్తవులు ఖమ్మం జిల్లా మహాసేన పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మంద సంజీవరావు , ఖమ్మం జిల్లా ఐక్యవేదిక అధ్యక్షులు తిమోతి , మెయిల్ లైన్ చర్చెస్ సత్యపాల్ , ప్రవీణ్ , జాకబ్ జాను , మరియు తల్లారిపల్లి రమేష్ , పాల్.సంజీవరావు , గుట్ట మీద రమేష్ , రఘునాథపాలెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు వెంగళం ఇమ్మానుయేలు , కొణిజర్ల మండలం అధ్యక్షుడు యాకోబు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహాసేన ఖమ్మం నియోజకవర్గం అధ్యక్షులు పసలపూడి రమేష్ మరియు తదితర రూరల్ మండలానికి వచ్చినటువంటి వారి వారి సంఘాలతో వేలాదిగా తరలివచ్చి ఈశాంతి ర్యాలీలో పాల్గొని విజయవంతం చేశారు అనంతరం కలెక్టర్ కి వినతిపత్రం అందించారు. మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా కత్తుల లేక క్రైస్తవ గురువులు సిస్టర్లు బ్రదర్ లు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

# వరదకు కొట్టుకుపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు పునరుద్ధరించిన విద్యుత్ శాఖ

- హర్షం వ్యక్తం చేసిన రైతులు

పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి

ఇటీవల కురిసిన తుఫానుకు ఆకీరు పొంగిపొల్లడంతో హాదర్ సాయి పేట పడమటి తండా తిప్పారెడ్డిగూడెం రావి చెట్టు తండా కుమ్మరి తండా రాకాసి తండా తదితర ఆకేరు పరివాహ ప్రాంత రైతులు వినియోగించే విద్యుత్ ట్రాన్స్ఫారములు మరియు విద్యుత్ మోటార్లు వరదలో కొట్టకపోవడంతో ఆందోళనలో ఉన్న రైతులు విద్యుత్ అధికారులను ఆశ్రయించడంతో విద్యుత్ శాఖ సిబ్బంది జిల్లా అధికారులు ఆ గ్రామాలలో సందర్శించి రైతుల బాధలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని రాబోయే కాలంలో ఎటువంటి వరదలు వచ్చినా ట్రాన్స్ఫారములు కొట్టుకపోకుండా ముందస్తు ప్రణాళికతో పాతబాటి స్థానంలో కొత్త ట్రాన్స్ఫారంలను ట్రాన్స్ఫార్మర్లను పునరుద్ధరించి రైతులు ఆందోళన చెందకుండా విద్యుత్తును సరఫరా చేశారు ఎంతో శ్రమపడి విద్యుత్ ట్రాన్స్ఫారం లను పునరుద్ధరించిన విద్యుత్ శాఖ అధికారులను ఈ ప్రాంత రైతులు అభినందించారు పొలాలు నాటు వేసే సమయంలో ఎంత తొందరగా విద్యుత్ను అందించడం సంతోషమని వారు తెలిపారు విద్యుత్ శాఖ ఖమ్మం సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ డి ఈ ఖమ్మం రూరల్ నాగేశ్వరావు ఏ ఈ రవికుమార్ కువిద్యుత్ శాఖ సిబ్బందికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.



# మహనీయుల స్ఫూర్తితో అద్భుత ప్రగతి



- అట్టడుగు వర్గాలకు స్వాతంత్ర్య ఫలాలు
- అభివృద్ధి ప్రదాత కేసీఆర్
- ప్రజలకు ఎంపీ నామ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

స్వాతంత్ర్యం సాధనలో అలుపెరగని పోరాటం చేసిన మహనీయులను , త్యాగధనులను స్మరించు కుంటూ బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహనీయుల ఇచ్చిన స్ఫూర్తితో సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ భక్తుల, అమరవీరుల ఆశయాలు, త్యాగాల స్ఫూర్తితో సాతంత్ర్య ఫలాలు అట్టుడుగు వర్గాలకు అందించిన ఘనత తెలంగాణ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నిర్ధేశకత్వంలో 9 ఏళ్లలో తెలంగాణలో అద్భుత ప్రగతి ఆవిష్కృతమైందని అన్నారు. అనేక సంక్షేమ పథకాలతో తెలంగాణా దేశానికే దిక్సూచిగా మారిందని అన్నారు. రైతును రాజుగా చేసిన ఘనత ఒక్క కేసీఆర్‌కే దక్కిందన్నారు. రైతుబంధు, రైతుబీమా,24 గంటల ఉచిత కరెంట్ , రుణమాఫీ, మిషన్ కాకతీయ వంటి సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్‌గా దూసుకుపోతుంద న్నారు. కేవలం ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే ఇంతటి ప్రగతి సాధ్యమైందని నామ పేర్కొన్నారు. అతి స్వల్పకాలంలోనే కేసీఆర్ వల్ల తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్ధానానికి చేరుకోవడం జరిగిందన్నారు. అప్పులు రీపేమెంట్,వడ్డీల చెల్లింపుల్లో తెలంగాణ దేశానికే మార్గదర్శిగా ఉందని స్వయంగా కాగ్ వెల్లడిరచిందని గుర్తు చేశారు.అభివృద్ధి పనులకు కేటాయింపులు, ఖర్చులో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచింద న్నారు. ప్రజల ఆదాయాన్ని పెంచడంతో పాటు ఆర్ధిక వృద్ధి రేటును కూడా రికార్డు స్థాయిలో పెంచుకుంటున్న ఘనత కూడా తెలంగాణా దేనని అన్నారు. ఉత్పత్తి రంగాలకు పెద్దపీట వేస్తూ దూసుకుపోతుందన్నారు. దండగ అన్న వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కూడా సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. నేడు పెద్ద ఎత్తున ధాన్యం ఉత్పత్తి చేస్తూ దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ నిలిచిందన్నారు. 9 ఏళ్లలోనే 2.30 కోట్ల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగిందన్నారు. రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఇంత అభివృద్ధి జరిగిందని నామ అన్నారు రైతుల పండిరచిన ధాన్యం మొత్తాన్ని కొనుగోలు చేస్తున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణ మాత్రమేనని అన్నారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఈనాటి వరకు రూ. 1లక్షా33 వేల కోట్ల ఖర్చు చేసి,722.92లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని నామ పేర్కొన్నారు.

## పేదలకు ఎంపీ నామ భరోసా

- ఎంపీ నామ నాగేశ్వరరావు చొరవతో రూ.5 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కులు మంజూరు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:

బీఆర్ఎస్ లోక్‌సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేదలకు భరోసాగా నిలుస్తున్నారు. పేదరికంలో ఉండి మెరుగైన వైద్యం చేయించుకోలేని బాధిత కుటుంబాలకు ఎంపీ నామ అండగా నిలుస్తున్నారు. ఎంపీ నామ చొరవతో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి వేర్వేరు కుటుంబాలకు చెందిన ముగ్గురికి రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీ చెక్కులు మంజూరయ్యాయి. వివిధ అనారోగ్య సమస్యలతో ఆస్పత్రుల్లో చేరి,చికిత్స చేయించుకుంటున్న లబ్ధిదారులు మెరుగైన చికిత్స కోసం ఎంపీ నామను కలిసి,తమ ఆర్ధిక పరిస్థితి వివరించి,ఆదుకోవాలని కోరడంతో ఎంపీ నామ స్పందించి, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను స్వయంగా కలిసి, మాట్లాడి, ఇంత పెద్ద మొత్తంలో లబ్ధిదారులకు ఆర్ధిక సాయం అందించడంతో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన ఎం. భారతి మెరుగైన వైద్యం చేయించుకునేందుకు రూ. 2.50 లక్షల విలువైన ఎల్‌వోసీని మంజూరు చేయించారు. ముదిగొండ మండలం చిరుమర్రి గ్రామానికి చెందిన ఎస్.వెంకటయ్యకు రూ. 1.50లక్షలు, ఖమ్మం గుట్టలబజార్‌కు చెందిన కె.లక్ష్మీకి రూ. 1 లక్ష విలువైన ఎల్‌వోసీ మంజూరైంది.తమ ఆర్ధిక పరిస్థితి చెప్పగానే స్పందించి ఆర్ధిక సాయం మంజూరు చేయించిన ఎంపీ నామకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు లబ్ధిదారులు పేర్కొన్నారు.

## సామాజిక తెలంగాణ స్వప్నికుడు జహీరుద్దీన్ ఆలీఖాన్



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఉర్దూ దినపత్రిక సియాసత్ సంపాదకుడు జహీరుద్దీన్ అలీ ఖాన్ సామాజిక తెలంగాణ స్వప్నికుడు అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక జి.నరేందర్, జంగపల్లి రవి, అబ్దుల్ రెహమాన్, రావుల వెంకట్, ఎన్.సంజీవరావు లు కొనియాడారు. సోమవారం ఎల్‌హెచ్‌పిఎస్ ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోతు బద్రు నాయక్ మాట్లాడుతూ సామాజిక తెలంగాణతోనే సబ్బండ వర్గాల సాధికారత సాధ్యమని ఆకాంక్షించి జహీరుద్దీన్ అనేక సామాజిక ఉద్యమాలలో తమ వంతు పాత్ర పోషించాడని, గద్దర్ భౌతిక దేహాన్ని సందర్శించి వెను తిరుగుతూ జహీరుద్దీన్ మృతి చెందడం విచారకరమని ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ జర్నలిస్టు వనం నాగయ్య మరియు ఐక్యవేదిక నాయకులు షేక్ నజీమా, బండి రవి, అఖిల్, నాగలక్ష్మి, హనుమంతు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు ఉపేంద్ర బాయి, రవీంద్ర నాయక్, జంపా నాయక్, కోటేష్ నాయక్, వీరన నాయక్, మదన్ నాయక్, సతీష్ నాయక్, కిషన్ నాయక్, శ్రీనివాస్ నాయక్, నరసింహ నాయక్, మురళి నాయక్, జర్నలిస్టులు రాజశేఖర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రామికవర్గ పక్షపాతి నర్వనేని సత్యనారాయణ

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు

వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి

రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం జీవిత కాలం పనిచేసిన శ్రామిక వర్గ పక్షపాతి నర్వనేని సత్యనారాయణ అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. సోమవారం వైరా మండలం ముసలమడుగులో అమర జీవి జీవి నర్వనేని సత్యనారాయణ రెండోవ వర్ధంతి ఘ నంగా నిర్వహించారు, ఈ సందర్భంగా నర్వ నేని సత్యనారాయణ స్మారక స్థూపం వద్ద కు టుంబ సభ్యులు సిపిఎం కార్యకర్తలు పూలమా లలు వేసి నివాళులర్పించారు అనంతరం సిపి ఎం గ్రామ కార్యదర్శి మాజీ సర్పంచ్ ఎస్ కె మోహిద్దీన్ అధ్యక్షతన జరిగిన సభలో రాంబాబు మాట్లాడుతూ భూస్వాము లు కుటుంబంలో జన్మించిన నర్వనేని జీవిత కాలం ఎర్రజెండా నాయకత్వం లో రైతులు కార్మికులు సమస్యలు పరిష్కారం కోసం పనిచేసిన ఆదర్శ నాయకుడు అన్నారు, ప్రజలతో కలివిడిగా ఉంటూ పార్టీ నిర్ణయాలు అమలులో అలసట లేకుండా పనిచే సిన మహెూన్నత వ్యక్తి నర్వనేని అన్నారు. కార్యక్రమంలో సత్యనారాయ ణ సతీమణి పద్మావతి, కుమారులు వెంక ట్రావు, శ్రీనివాసరావు, సుధాకర్, కూతురు రాజేశ్వరి సిపిఎం మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, విప్పలమడక సర్పంచ్ తుమ్మల జాన్ పాపయ్య,సిపిఎం సినీ యర్ నాయకులు చింతనిప్పు కృష్ణారజన్ రావు చింతనిప్పు చల పతిరావు, నర్వనేని చిన్న సత్య నారాయణ, వనమా చిన్న సత్యనారాయణ, నల్లమల కోటేశ్వ రావు,చింతనిప్పు చంద్రరావు, బాబు, మల్లెం పాటి రామారావు అడుసుమిల్లి నాగేశ్వరరావు, గుమ్మా నరిసింహరావు, చిత్తారు మురళి, మేడా శరబంధి,యనమద్ది రామకృష్ణ కుటుంబ సభ్యులు, మిత్రులు పాల్గొన్నారు.



## భవిష్యత్‌లో రాణించాలంటే

# పాఠశాల విద్యేచక్కని పునాది

- ఎంపీడీఓ సిలార్ సాహెబ్
- దాతలచే మాటూర్ మెరిట్ విద్యార్థులకు నగదు బహుమతి పంపిణీ



మధిర, కెరటం న్యూస్

మధిర మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాలలో గత ఏప్రిల్ లో పదవ తరగతి పూర్తి చేసుకున్న మెరిట్ విద్యార్థులకు దాతలు శ్రీ గడ్డమణుగు సత్యనారాయణ రావు, గడ్డ మణుగు వెంకటరమణారావులు వారి తల్లి తండ్రులు గడ్డమణుగు నరసింహారావు, కమలమ్మల జ్ఞాపకార్థం ఎంపీడీఓ సిలార్ సాహెబ్, ఎమ్ఇఓ వై ప్రభాకర్, రిటైర్డ్ ఎంపీడీఓ మాధవరపు నాగేశ్వరావుల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయి కృష్ణమాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పాఠశాల విద్య కీలకం అని పేర్కొంటూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులే అన్ని రంగాల్లో రాణిస్తారని, చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎటువంటి ఒత్తిడి లేని చదువు నేర్చుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు.

అనంతరం మధిర మండలంలోని వివిధ పాఠశాలకు కావలసిన భౌతిక వనరులను సమకూరుస్తూ, చక్కని కార్యక్రమాలు నిర్వహిస్తున్న రిటైర్డ్ ఎంపీడీవో శ్రీ మాధవరపు నాగేశ్వరావు గారు మాట్లాడుతూ మధిర మండలంలోని మాటూరు గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని, అటువంటి గ్రామంలో చదివే విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తూ తల్లి తండ్రులకు, గ్రామస్థులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం పాఠశాల విద్యార్థుల త్రాగునీటి అవసరం కోసం మోటార్ మరియు పైప్ లైన్ నిమిత్తం ఏడువేల ఐదువందల అరవై తొమ్మిది రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యా యులకు అందజేయడం జరిగింది. మెరిట్ వి ద్యార్థులకు సాయి వినయ్, సిద్దార్థ, భవ్యశ్రీ, ఉపేంద్రలకు నగదు బహుమతులు అందిం చడం జరిగింది. అనంతరం దాతల సహకారం తో పాఠశాల విద్యార్థులకు గ్రామస్తులకు స్వీట్ ప్యాకెట్లు అందించడం జరిగింది. కార్యక్రమంలో మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి సంఘ అధ్యక్షులు శ్రీ మాధవరపు అశోక్, టెక్నికల్ అసిస్టెంట్ అనిల్, విలేజ్ సెక్రటరీ కృష్ణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై బీజేపీ బాధ్యతారాహిత్యం



- మహిళలపై ఆకృత్యాలను దేశవ్యాప్తంగా ఖండించాలి
- బాధితులకు న్యాయం జరిగే వరకూ ఉద్యమిస్తాం
- ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి

నేలకొండపల్లి: మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన దాడి, హింసకాండపై అక్కడి బిజెపి ప్రభుత్వం, దేశ ప్రధాని మోడీ నేటికీ బాధ్యతారాహితంగా వ్యవహరించడం దారుణమని ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఐ (ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో మణుపూర్ ఘటనపై మహిళలతో చర్చావేదిక నిర్వహించారు. మహిళల పై లైంగిక దాడికి పాల్పడడమే కాక వారిని వివస్త్రల ను చేసి వీధుల వెంట తిప్పడం అత్యంత హేయమైన, అనాగరిక చర్య అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి సాధించిన నేటి సమా జంలో, ప్రజాస్వామ్య దేశంలో పాలకులు అనా గరిక చర్యలకు పాల్పడడం ప్రభుత్వ అజ్ఞానా నికి, అహంకారానికి అద్దం పడుతుందన్నారు. జాతుల మధ్య కులం పేరుతో మతం పేరుతో ఘర్షనలను ప్రేరేపిస్తూ ప్రజా జీవితాలను విచ్ఛిన్నం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో అనేక దా రుణాలు జరుగుతున్న అక్కడి బిజెపి ప్రభుత్వం ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ ఇటువంటి ఘటనలు జరగడం నిత్యం సర్వసాధారణమే అంటూ తేలికగా కొట్టిపడేయడం ప్రభుత్వ అసమర్థ పాలనకు అద్దం పడుతుందన్నారు. ఘటన జరిగిన 79 రోజుల తర్వాత సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకున్న తర్వాత భరతజాతి సిగ్గుపడే విషయంగా ప్రధాని మోడీ మాట్లాడటం అతని బాధ్యతరాహిత్యాన్ని తెలియజేస్తుందన్నారు. సిగ్గుపడాల్సింది భరతజాతి కాదని ప్రధాని మోడీనే సిగ్గుపడాలన్నారు. మణిపూర్‌లో భరతమాతను హత్య చేశారని మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు రాహుల్ గాంధీని లోక్‌సభ నుండి బహిష్కరించడం వారి నియంతృత్వ పోకడలకు నిదర్శనం అన్నారు. ఐద్వా రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ, అధ్యక్షురాలు బండి పద్మ, నాయకులు పయ్యావుల ప్రభావతి, మండల కార్యదర్శి బెల్లం లక్ష్మి, మున్నంగి లక్ష్మి, కే కోటేశ్వరి, కూచిపూడి శ్రీదేవి, సిరికొండ వెంకట్రావమ్మ స్వచ్ఛంద సంస్థ సేవా మహిళా సంఘం బాధ్యులు ప్రభావతి, జయలలిత పాల్గొన్నారు.

# రెండు నెలల బాబుని వదిలి వెళ్లిన ఉదంతం



ఖమ్మం క్రైం, కెరటం న్యూస్

విజయవాడకి చెందిన మాలోత్ మానస అనే మహిళ ఖమ్మం జిల్లా ముస్తఫా నగర్‌లో గల తన సోదరి ఇంటికి వచ్చి అక్కడి నుండి చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్‌కి వచ్చి బాబుని మేము పెంచలేము అని మాకు వద్దని చెప్పగా చైల్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ భార్య, భర్తలు ఇద్దరు అంగీకారం కావాలని అడగగా ఆమె బాబుని తీసుకుని వెళ్లి చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్ దగ్గరలో రాపర్తి నగర్‌లో పాత డీఅర్‌డీఏ ఆఫీస్ ఎదురుగా ఉన్న రోడ్డులో అర్‌జేఅర్ హెర్బల్ హాస్పిటల్ పక్కన తాళం వేసి ఉన్న ఇంటిని ఎంచుకుని ఇంటి ముందు వదిలి వెళ్ళిపోయింది. స్థానికుల సమాచారం మేరకు ఖమ్మం టూ టౌన్ సీఐ కుమారస్వామి సమక్షంలో చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్‌లో అప్పగించడం జరిగింది.. ఈ క్రమంలో బాబుని కాపాడి పాలు పట్టించి జాగ్రత్తగా చుసిన స్థానికులకు టూ టౌన్ పోలీసులు మరియు చైల్డ్ వెల్ఫేర్ ఆఫీస్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియచేసారు.



## గంజాయి మత్తుకు బానిసలవుతున్న

# యువతను కాపాడాలి

- డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కూరపాటి శ్రీనివాస్
- విస్తృతస్థాయిలో చర్యలు తీసుకోవాలని ఏసిపి గణేష్ గారికి వినతి పత్రం

వనం నాగయ్య, కెరటం న్యూస్

స్థానిక ఖమ్మం నగరంలో గంజాయి మత్తు బానిసలుగా తయారు అవుతున్నా యువతను కాపాడాలి అని తగిన చర్యలు విస్తృతంగా తీసుకోవాలని డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏసిపి గణేష్ గారికి వినతి పత్రం.అందచేయటం జరిగినది అదేవిధంగా యువతీ యువకులు మధ్యస్కర వయస్సు గలవారు గంజాయి మత్తులో అనేక కారణాలతో సతమతమవుతున్న సందర్భాలు వారి యొక్క వికృత చేష్టలు గొడవలు దాడులను వివరించడం జరిగింది. రానున్న రోజుల్లో విస్తృతంగా తగు చర్యలు తీసుకోవాలని యువతీ యువకులు సక్రమమైన మార్గంలో విద్యా విధానంలో ముందుకు వెళ్లాలని కాలేజీ స్కూల్స్ వివిధ సెంటర్లలో సెమినార్లతో కూడిన గంజాయి వ్యతిరేక చర్యల కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కోరడం జరిగింది. ఇట్టి విషయాన్ని ఏ సి పి గారు స్పందించి మాట్లాడుతూ గంజాయి మత్తు బానిసలుగా తయారవుతున్నటువంటి ముఠాలను తగు చర్యలకు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా డివైఎఫ్ఐ మంచి కార్యక్రమాన్ని తీసుకున్నారు. యువతీ యువకుల పట్ల మీకు ఉన్నటువంటి బాధ్యత కృషి అభినందించాల్సిన విషయం అని కొనియాడారు. తగు చర్యలకు వెంటనే కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ వన్ టౌన్ కమిటీ ఉపాధ్యక్షుడు రెహమాన్, నాయకులు అనిల్ కుమార్, వెంకటరమణ రావులపాటి నాగరాజు మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్ పాల్గొనడం జరిగింది.

## తల్లిదండ్రులు లేని విద్యార్థులకు

# సండ్ర అభిమానుల చేయూత

### సండ్ర వెంకటవీరయ్య జన్మదినం సందర్భంగా రూ.50వేల ఆర్థిక సాయం

సత్తుపల్లి, కెరటం న్యూస్: సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పాతసెంటర్ సత్తుపల్లి మండల పరిషత్ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న తల్లిదండ్రుల ఆలనా పాలనా తెలియని, సంరక్షకులుగా అమ్మమ్మ, నాయనమ్మ లను కలిగి ఉన్న సత్తుపల్లి పట్టణంలోని పుల్లారెడ్డి గారి వీధిలో నివసిస్తూ ఉన్న షేక్. అక్బర్ రెండవ తరగతి, కే .బాబి రెండవ తరగతి, రాజీవ్ కాలనీలో ఉన్న మహమ్మద్ అలీ రెండవ తరగతి, మహమ్మద్ అఫ్రోజ్, ఒకటో తరగతి. జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల లో చదువుకుంటున్న వెంకటరమణ ఏడవ తరగతి, మహేష్ తొమ్మిదవ తరగతి విద్యార్థులకు సండ్ర అభిమానులు శీలపరెడ్డి హరికృష్ణ రెడ్డి, కొండపల్లి రమేష్ రెడ్డి, గోగులమూడి బాలాజీ రెడ్డి, దుక్కిదేవర యుధిష్టర్, 50 వేల రూపాయల ను సండ్ర చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారుల సంరక్షకులు ఫాతిమా, పిచ్చమ్మ, సఫియా మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆలనా, పాలనా లేని చిన్నారులకు సంరక్షణ నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన సండ్ర వెంకట వీరయ్య చల్లగా ఉండాలని దీవించారు, సండ్ర అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తలూరు ప్రసాద్, ఉపాధ్యాయులు పంతంగి నరసరావు పాల్గొన్నారు.

